# జిల్లాలో 5 లక్షల గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త : జిల్లాలోని 38 మండలాల్లో మార్చి 31వ తేది లోగా 5 లక్షల గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు వేయాలని లక్ష్యంగా తీసుకోవడం జరిగిందని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు అన్నారు. కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామ పంచాయతీలో శనివారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పశువులకు ఈ వ్యాధి నిరోధక టీకాలు తీసుకోవడం వలన పాల దిగుబడి తగ్గడం, ఎటువంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. పాడి రైతులు ఈ టీకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరో 9 నియోజకవర్గాల్లో పశువైద్య అంబులెన్సులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇపనపటికే జిల్లాలో 9 అంబులెన్సులు వాడుకలో ఉన్నాయన్నారు. ఒక్క ఉదయగిరి నియోజకవర్గంలో 3 అంబులెన్సులు, వింజమూరు, దుత్తలూరు ఉదయగిరి ప్రాంతాల్లో ఉన్నాయన్నారు. ఇంటి వద్దకే వెళ్లి పశువులకు సకాలంలో వైద్యసేవలు అందించడమే ఈ అంబులెన్స్ యొక్క ప్రదాన ఉద్దేశమన్నారు. అదేవిధంగా పాడి రైతులకు 130 మెట్రిక్ టన్నుల పశు గ్రాసాన్ని రైతులకు అందించేందుకు ప్రణాళికలు కూడా రూపొందించడం జరిగిందన్నారు. అదేవిధంగా అన్ని రైతుభరోసా కేంద్రాల్లో టీఎంఆర్‌ను పాడి రైతులకు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కృత్రిమ గర్భధారణపై పాడి రైతులు అవగాహన చేసుకుని మేలుజాతి పశు సంపదను పెంచేలా సహకరించాలన్నారు. ముఖ్యంగా జాతీయ పెయ్యదూడల పకం కింద సెక్స్‌డ్ స్టార్టెడ్ సెమన్‌ను అందజేస్తున్నామని, ఈ పథకాన్ని కూడా పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సురేష్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మాధవిలత, పశు వైద్యులు డాక్టర్ ప్రీతి, పశు సహాయకులు ఉన్నారు.

# రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండాలి



**కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని రైతుభరోసా కేంద్రాల్లో రైతులకు ఎరువులు, పురుగుమందులు విక్రయించడం జరుగుతుందని, దీనికి సంబంధించి రికారునడ నిర్వహన పారదర్శకంగా ఉండాలని జిల్లా వ్యవసాయాదికారి సుధాకర్‌రాజు అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం, కోవూరులో ఉన్న రైతుభరోసా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో ఉన్న రైతుభరోసా కేంద్రాల్లోని ఎరువుల స్టాక్ వివరాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలు, పురుగుమందులకు సంబంధించిన అమ్మకాల నగదును ఎప్పటికప్పుడు జమ చేసేలా ఆర్‌బీకేలలోని వ్యవసాయ సహాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దీనికి సంబంధించి సంబంధిత మండల వ్యవసాయాధికారులు ఎపనపటికప్పుడు వీటిపై తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వ్యవసాయ సహాయకులు ఉన్నారు.

# ఒక్క అవకాశమంటూ జగన్ గద్దెనెక్కి 10 లక్షల కోట్లు అప్పులు చేశాడు

**మనుబోలు, మార్చి 4 ప్రభాతవార్త** ఒక్క అవకాశమంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశాడని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని చెర్లోపల్లిలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించాలని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి పట్టభద్ర ఓటర్లను అభ్యర్ధించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని తెలుగుదేశం నేత రామశేష్‌రెడ్డి నివాసంలో మీడియాతో మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో పది లక్షల కోట్ల అప్పులు, ఒకటి డబ్బే వేల కోట్లు పెండింగ్ బిల్లులు పేరుకుపోయాయని తెలిపారు. రాష్ట్రంలో దౌర్జన్యం, తప్పుడు కేసులు, గొడవలు, రౌడీయిజం ఎక్కువైపోయిందని సోమిరెడ్డి విమర్శించారు. గన్నవరంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపైనే దౌర్జన్యం చేసి తమ పార్టీ కార్యకర్తలపై కేసులు బనాయించారని దుయ్యబట్టారు. భావితరాల కోసం బాగా చదువుకుని కందుకూరులో స్కూలు నడుపుకుంటున్న శ్రీకాంత్‌కు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. చర్లోపల్లిలో 52 మంది పట్టభద్రుల ఓటర్లను ఆయన ఇంటింటికి వెళ్లి కలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య, నూనె లక్ష్మయ్య, పచ్చిపాల రామిరెడ్డి, చేరెడ్డి పద్మనాభరెడ్డి, రాయపాటి కిరణ్, వెడిచర్ల వెంకట రమణారెడ్డి, శివుదు రాజాగౌడ్, సాని వెంకట రమణయ్య, యాళ్ల యానాదినాయుడు, ఉడతా మస్తానయ్య, తుమ్మలచెర్ల ఆంజనేయులు, ప్రభాకర్, కలికి సుధీర్‌రెడ్డి, సి.హెచ్.భక్తవత్సలరెడ్డి, చెర్లోపల్లి టిడిపి నాయకులు కలికి వేణుగోపాల్‌రెడ్డి, పొన్నూరు అశోక్, యం.నరసయ్య, అల్లూరు వెంకట రమణయ్య, అమర్, అల్లూరు పోలయ్య, సుధీర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్ల లక్ష్యాన్ని సాధించాలి



**నెల్లూరు కార్పొరేషన్, మార్చి4, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ పన్నుల లక్ష్యాన్ని సాధించాలని కమీషనర్ శ్రీమతి హరిత కోరారు. శనివారం 38/1 అక్కన్నవారి వీధిలోని సచివాలయాన్ని తనిఖీ చేశారు. సచివాలయ సెక్రటరీలు తమ పరిధిలోని పన్నుల వసూళ్లను సాధ్యమైనంత త్వరగా వసూలు చేయాలని కోరారు. వివిధ రికార్డులను ఆమె పరిశీలించారు. ఆస్తిపన్ను, యూజర్ చార్జీల వసూళ్లను సచివాలయ కార్యదర్శులు మరింత వేగవంతం చేయాలని కోరారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. జగనన్న భూహక్కు పథకంలో భాగంగా రీసర్వే పనులు పూర్తిచేయాలని కమీషనర్ చెప్పారు. అలాగే సచివాలయ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పనులను క్రమంతప్పకుండా పర్యవేక్షించాలన్నారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళిక రూపొందించి అందరికీ నీటినిఅందించాలని కోరారు. రోడ్లపై గుంతలు పూడ్చేందుకు నివేదినకు సిద్ధం చేయాలని చెప్పారు. రోడ్లు ఆక్రమించి భవనాలు నిర్మాస్తున్న వారికి నోటీసులు ఇవ్వాలని కమీషనర్ ఆదేశించారు. సిబ్బంది తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన డ్రస్‌కోడ్‌ను ధరించాలన్నారు.

# ఎక్సైజ్ జేడికి పోలీస్ ఉన్నతాధికారుల వీడ్కోలు



**నెల్లూరు క్రైమ్, మార్చి4, ప్రభాతవార్త** ఎస్ఈబి జేడి శ్రీలక్ష్మికి పోలీస్ ఉన్నతాధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. శనివారం ఉమేష్‌చంద్ర సమావేశ ప్రాంగణంలో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా జిల్లా ఎస్పీ విజయరావు, ఏఎస్పీ హేమవతి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ విజయరావు మాట్లాడుతూ ఎస్ఈబి జేడి శ్రీలక్ష్మి తన విధి నిర్వహణలో జాగ్రత్తగావ్యవహరించిందన్నారు. నిజాయితీగా పనిచేసి సేవలు అందించారని ఎస్పీ అభినందించారు. ఏ జిల్లాలో అయినా సరే ఇలాగే ప్రజాసేవలో నిజాయితీగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వీడ్కోలు సమావేశంలో ఎస్పీ, ఏఎస్పీతో పాటు పోలీస్ అధికారులు, సెబ్ అధికారులు హాజరైయ్యారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## హనుమంతసేవ ఉత్సవంలో శ్రీవేణుగోపాలస్వామి



**బుచ్చి మారి ్చ 4ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో కొలువైవున్న శ్రీ రుక్మిణి సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలలో హనుమంతసేవ ఉత్సవం కన్నులపండుగగా నిర్వహించారు. గ్రామోత్సవంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఉభయకర్తలుగా పెనాక అమర్‌నాద్‌రెడ్డి వ వ్యవహారించారు. కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త పెనాక ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షించారు.

# కొండబిట్రగుంటలో వైభవంగా హనుమంత సేవ







**బిట్రగుంట, మార్చి 4 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం వేకువజామున సుప్రభాత సేవతో స్వామి వారిని మేలుకోల్పి పాతఃకాల అర్చన, సహస్రనామార్చన నిర్వహించిన అనంతరం బ్రహ్మోత్సవాల యాగశాల నందు నిత్య హోమం, బలిహరణ కార్యక్రమాన్ని వైఖానస సంప్రదాయ ప్రకారం వేదపండితులు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో శనివారంలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు శ్రీ స్వామి వారు, అమ్మవార్లను దర్శించుకునేందుకు క్యూలైన్లలో బారులు తీరారు. గర్భగుడులలో పూలంగి సేవ అనంతరం హనుమంతునిపై శ్రీ ప్రసన్న వెంకటేశ్వరుడ్ని కొండబిట్రగుంట, పాతబిట్రగుంట గ్రామాలలో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ ఏడాది శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను ప్రతి రోజు ఉదయం, రాత్రి సమయం నందు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తూ ఉత్సవ కమిటీ, గ్రామపెద్దల సహాయంతో ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాలలో రానున్న నాలుగు రోజులు అత్యంత కీలకం కావడంతో వచ్చే భక్తుల కోసం వసతి సౌకర్యాలపై దృష్టి సారించారు.

**బ్రహ్మోత్సవాలలో నేడు...**

కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో ఆదివారం అత్యంత కీలక ఘట్టమైన గరుడ సేవ గ్రామోత్సవం, ఉదయం మోహిని ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణలు తెలిపారు. ఇలావుండగా బ్రహ్మత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కావలి డిఎస్పీ వెంకట రమణ ఆధ్వర్యంలో తాత్కాలిక పోలీస్ ఔట్‌పోస్టుని ప్రారంభించారు. ఈ ఔట్‌పోస్టులో ఈ నెల 5వ తేది నుండి 7వ తేది వరకు శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం కావలి డివిజన్ పరిధిలోని పోలీస్ యంత్రాంగం బందోబస్తు నిర్వహించనున్నారు. కావలి ఆర్టీసి డిపో నుండి కూడా ఈ నెల 5వ తేది నుండి 7వ తేది వరకు ప్రత్యేక ఆర్టీసి సర్వీసులు నడపనున్నట్లు ఆర్టీసి అధికారులు తెలిపారు.

## శాసనమండలి ఎన్నికలపై ఎస్పీ ఉన్నతస్థాయి సమావేశం



**నెల్లూరు క్రైమ్, మార్చి4, ప్రభాతవార్త** ఈ నెల 13న నెల్లూరు జిల్లాలో జరగబోయే శాసనమండలి ఎన్నికల నేపధ్యంలో ఎస్పీ విజయరావు పోలీస్‌అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ ప్రత్యేక సమీక్ష సమావేశానికి జిల్లాలోని పోలీస్ ఉన్నతాధికారులు హాజరైయ్యారు. సబ్‌డివిజన్ల వారీగా ఎస్పీ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల కోసం భద్రతా చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకుపోలీసులు తీసుకోవాల్సిన చర్యలపై వారితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ విజయరావు మాట్లాడుతూ రాజ్యాంగ పరంగా కల్పించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వివరాలను ఆ ప్రాంతాల్లో తీసుకోవాల్సిన పటిష్ట చర్యల గురించి ఆయన ఆరా తీశారు. ఎవరి వద్ద ఆయుధాలు ఉన్నాయో వారందరూ ఆయా పోలీస్ స్టేషన్ పరధిలోవాటిని డిపాజిట్ చేయాలని కోరారు. గత ఎన్నికల్లో నమోదైన కేసు వివరాలు తెలుసుకుని అటువంటివి మళ్లీ పునరావృతం కాకుండా చూడాలన్నారు.

## ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్‌గా కె.శ్రీనివాసాచారి



**నెల్లూరు క్రైమ్, మార్చి4, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్‌గా కె.శ్రీనివాసాచారిని నీయమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాద పూర్వకంగా జిల్లా ఎస్పీ విజయరావునుకలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా మద్యంఅమ్మకాలు సాగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఇతర రాష్ట్రాల మద్యం రవాణా చేస్తే కేసులునమోదు చేస్తామని చెప్పారు. కె.శ్రీనివాసాచారి 1996 గ్రూప్2 బ్యాచ్‌కి చెందిన అధికారి. ఈయన మొదటగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ఇన్స్పెక్టర్‌గా ఉద్యోగాన్ని ప్రారంభించారు. 15ఏళ్లపాటు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పనిచేశారు. 2014లో అసిస్టెంట్ కమీషనర్‌గా పదోన్నతి పొంది కడప, కర్నూలులో పనిచేయడం జరిగింది. సాధారణబదిలీలో భాగంగా ఇప్పుడు నెల్లూరుకు వచ్చారు.

# ఉగాదినాటికి లబ్ధిదారులకు గృహప్రవేశం



**నెల్లూరు కార్పొరేషన్, మార్చి4, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలో జగనన్న కాలనీలో నిర్మాణం అవుతున్న గృహాలను వేగవంతంగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమీషనర్ హరిత ఆదేశించారు. ఉగాది పండుగకు లబ్ధిదారులు గృహప్రవేశం చేసే విధంగా ప్రయత్నించాలన్నారు. శనివారం హౌసింగ్‌డేని పురస్కరించుకుని స్థానిక వెంకటేశ్వర పురంలోని భగత్‌సింగ్ కాలనీలో ఆమె అధికారులతో కాలనీ నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నవరత్నాల్లో భాగంగా ప్రభుత్వం పేదలందరికీ శాశ్వత గృహవసతి కల్పిస్తున్నట్లు చెప్పారు. జగనన్న కాలనీలో నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆమె కోరారు. ఇప్పటికి పూర్తిఅయిన గృహాలను లబ్ధిదారులకు అప్పచెప్పి సాధ్యమైనంత వరకు ఉగాది పండుగరోజుల గృహప్రవేశాలకు ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులను ఆమె ఆదేశించడం జరిగింది. లబ్ధిదారుల భాగస్వామ్యంతో నిర్మిస్తున్న ఈ గృహాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సచివాలయ సిబ్బంది ఈ పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. మంచినీరు, విద్యుత్‌దీపాలు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు, పచ్చదనం వంటి మౌళిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. హౌసింగ్ కార్పోరేషన్ డిఈ దయాకర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదాని కృష్ణపట్నం పోర్టులో భద్రతకు పెద్దపీట




**ముత్తుకూరు, మార్చి4, ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్టులో భద్రతకు పెద్దపీట వెస్తున్నట్లు సిఈవో సంజయ్ కొత్త తెలిపారు. శనివారం 52వ జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోర్టు ప్రదేశంలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామన్నారు. మన లక్ష్యం శూన్యహాని అని నినాదంతో ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఉదో ్యగులు, కార్మికులు, విధి నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే సంస్థ వారికి తగినంత భద్రత కల్పిస్తున్నట్లు సిఈవో వెల్లడించారు. ప్రతిసారి వీరికి అవగాహన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకుని భద్రతా చర్యలు పాటించాల్సిన అవసరం గుర్తించాలన్నారు. పోర్టులో ఈ వారోత్సవాలు ఈ నెల 10వ తేదీవరకూ నిర్వహిస్తున్నట్లు సేఫ్టీ అధారిటీ అధికారి రామకృష్ణ తెలిపారు.

ఈ కార్యక్రమంలో గణేష్ శర్మ, వేణుగోపాల్‌రెడ్డి, వెంకటేష్ భాస్కర్, గంగాసతీష్, రమణరావు, ఓంకార్, వివిధ విభాగాలు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పేలిన విద్యుత్ ట్రాన్స్‌ఫారమ్- 14 గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త :** కోవూరు ప్రధాన రహదారి టీఎన్‌సీ కళాశాల సమీపంలో శనివారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో ఒక్కసారిగా విద్యుత్ ట్రాన్స్‌ఫారమ్‌లో మంటలు చెలరేగి భారీ స్థాయిలో శబ్దాలు, విస్ఫోటకాలు రావడంతో ఆ ప్రాంత ప్రజలు ఈ నిశిరాత్రిలో ఏమి జరిగిందో అని ఆందోళనతో బయటకు పరుగులు తీశారు. టీఎన్‌సీ కళావాల ఎదురువీధిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ భారీ స్థాయిలో మంటలు చెలరేగడంతో ఆ ప్రాంతంలో నివశిస్తున్న ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సమాచారం తెలుసుకున్న గస్తీ తిరుగుతున్న ఎస్సై సుబ్రహ్మణ్యం సంఘటనా స్థలానికి వెళ్లి ఇటు విద్యుత్ సబ్‌స్టేషన్‌కు, అటు ఫైర్ అధికారులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. సకాలంలో ట్రాన్స్‌కో శాఖ విద్యుత్ సరఫరా నిలిపివేయడం. వెనువెంటనే ఫైర్ ఇంజన్ సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఉధృతంగా వ్యాపించకుండా కట్టడి చేశారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. శనివారం తెల్లవారుజామున రెండు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో బజారు వీధిలో ఉన్న వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పెను ప్రమాదం తపపడంతో ఇటు ట్రాన్స్‌కో అధికారులు, అటు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

**యుద్ధప్రాతిపదికన మరమ్మతులు**

కోవూరులోని టీఎన్‌సీ కళాశాల ఎదురువీధిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ మంటలు చెలరేగి పెను ప్రమాదం తప్పిన నేపథ్యంలో సంఘటనా స్థలానికి సకాలంలో ట్రాన్స్‌కో సిబ్బంది చేరుకుని విద్యుత్ సరఫరా నిలిపివేశారు. అనంతరం ట్రాన్స్‌కో డీఈ సతీష్‌బాబు సూచనల మేరకు కోవూరు ట్రాన్స్‌కో ఏఈ , లైన్‌మెన్, సిబ్బంది సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకుని యుద్ధప్రాతిపదికన మరమ్మతలు చేపట్టారు. శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు విద్యుత్ సరఫరా ఇవ్వడంతో ఆ ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



# బిట్రగుంట పంచాయతీలో రోడ్లకు మరమ్మతులు



**బిట్రగుంట, మార్చి 4 ప్రభాతవార్త** బోగోలు మండలం బిట్రగుంట పంచాయతీలోని కొండబిట్రగుంట, పాతబిట్రగుంట గ్రామాల్లో శనివారం రోడ్లకు మరమ్మతులు చేసి చదునే చేసే కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ ఎంపిడివో శ్రీదేవి ఆధ్వర్యంలో శనివారం చేపట్టారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రథోత్సవం సాఫీగా సాగేందుకు జెసిబి సహాయంతో గుంటలన్ని పూడుస్తూ చదునే చేసే కార్యక్రమాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు. కొండబిట్రగుంట, పాతబిట్రగుంట గ్రామాలతో పాటు మండలంలోని అన్ని పంచాయతీలలో గత రెండు రోజుల నుండి పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి శుభ్రపర్చడంతో పాటు బ్లీచింగ్ చల్లడం, దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సుదూర ప్రాంతాల నుండి బంధుమిత్రులు వచ్చే అవకాశం వున్నందున ఎలాంటి అంటువ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని ఆమె వివరించారు.

# కంటి వెలుగు శిబిరం విజయవంతం



**పోతిరెడ్డిపాలెం(కోవూరు,) మార్చి 4 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అర్హత కలిగిన వృద్ధులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రవిబాబు తెలిపారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ నలుబోలు శ్రీవాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ-విటమిన్, పౌష్టికాహారం లోపం కారణంగా కంటి చూపు తగ్గుతుందన్నారు. ప్రధానంగా టీవీలు సెల్‌ఫోన్లు ఎక్కువగా వాడడం వలన చిన్నపిల్లల్లో సైతం ఈ సమస్య వస్తుందన్నారు. దీనిని సంబంధించి మంచి పౌష్టికాహారం ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. కంటి వెలుగుకు సంబంధించి డాక్టర్ ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన అవ్వాతాతకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కంటి సమసనయలు ఏమైనా ఉంటే వచ్చి ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకుంటే అవసరమైన వారికి ఆపరేషన్లు, కంటి అద్దాలు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ గిరిజావతమ్మ, ఏఎన్ఎం జి. కామాక్షి, సురేక, ఎంఎల్‌హెచ్‌పీ కె. షాలిని, ఆశా కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా 90 మంది ప్రజలు వచ్చి కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, తదితరులు ఉన్నారు.

# టిడిపి అభ్యరి కంచెర్ల శ్రీకాంత్‌ను ఆదరించండి

**సంగం మార్చి 4 ప్రభాతవార్త** సంగం మండల ం దువ్వూరు, సిద్ధీపురం గ్రామంలో టిడిపి నాయకులు ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈకార్యక్రమానికి టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీ కన్నబాబు ముఖ్య అతిదిగా పాల్గొని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కం చెర్ల శ్రీకాంత్ మచ్చలేని నాయకుడని ఆయనను ఆదరించాలని కోరారు. గ్రాడ్యుయేట్స్ టిడిపి అభ్యర్థి పట్ల విశేష ఆదరణ చూపుతున్నారని అన్నారు.13 వ తేదిన జరగనున్న తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎం ఎల్‌సి ఎన్నికలలో శ్రీకాంత్ విజయం తథ్యమని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంట్ ప్రధానకార్యదర్శి జడపల్లిదయాకర్‌గౌడ్, నియోజకవర్గ మహిళా అద్యక్షురాలు కొర్రపాటి మంజుల, మండల టిడిపి నాయకులు పందికోటయ్య, గడ్డం హజరత్‌రెడ్డి, మారెళ్ల శ్రీనివాసులు,మెట్టు విజయ్‌కృష్ణారెడ్డి, బాపన రఘురామయ్య, ఆనం శ్రీనివాసులు, తిరగాబత్తిన వెంకటేశ్వర్లు, గొల్లపల్లి హజరత్, జెండాదిబ్బనాయకులు ఫయాజ్,పెంచలయ్య,ఐటిడిపి కో ఆర్డినేటర్ గువ్వాడి చంద్రశేఖర్, మారెళ్ల వెంకయ్య, కర్తంపాటి ఉష,కావలి రాజేంద్రప్రసాద్, జి.చంద్రశేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థుల్ని గెలిపించాలి : మాలేపాటి

**కావలి రూరల్, మార్చి 4 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలంలోని పలు విద్యా సంస్థలలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధి కంచర్ల శ్రీకాంత్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్ధి లక్కు చినరమణారెడ్డిలకు తమ అమూల్యమైన 1వ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కావలి మండలంలోని రుద్రకోట పాలిటెక్నిక్ కళాశాలలో, రుద్రకోట ఉన్నత పాఠశాలలో, సర్వాయపాళెం ఉన్నత పాఠశాలలో, అన్నగారిపాళెం పంచాయతీ ఒట్టూరు మోడల్ పాఠశాల, తుమ్మలపెంట బాలికల గురుకుల విద్యాలయం, తదితర పాంశాలలో ఉపాధ్యాయులను కలిసి ప్రచారం నిర్వహించారు. కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవుల రామకృష్ణ, ఉప్పాల వెంకట్రావు, టిడిపి నాయకులు తుళ్ళూరు మల్లికార్జున, జంపాని శీనయ్య, గుడిపల్లి శీనయ్య, చెంచంగారి శ్రీనివాసులు, వాయిల శ్రీనివాసులు, పులి సుధాకర్, పులిరమేష్ యాదవ్,పెనుబాపల వెంకటేశ్వర్లు, కాటంగారి వెంకట రమణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంచెర్ల శ్రీకాంత్‌కు విశేష ఆదరణ

**ఉదయగిరి మార్చి 4 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని చెంచలబాబుయాదవ్ అతిథి గృహంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పి చెంచలబాబుయాదవ విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల అభ్యర్థి కంచెర్ల శ్రీకాంత్‌ని గెలిపించాలని కోరారు. విద్యావంతుడు, విద్యాసంస్థల అధినేత అయిన శ్రీకాంత్‌ను గెలిపించుకుంటే రాబోయే రోజులలోపట్టభద్రులు వలస వెళ్ల వలసిన అవసరం ఉండదని తెలిపారు.ఉదయగిరి మండల పరిధిలో 8 వేల 816 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని ప్రతి తెలుగుదేశం నాయకుడు కార్యకర్త ఖచ్చితంగా దూర ప్రాంతాలకు వలస వెళ్లిన పట్టభద్రులను రప్పించే విధంగా కృషి చేయలని తెలిపారు.ఈ సమావేశానికి ఉదయగిరి,దు త్తలూ రు,వరికుంట పాడు,సీతారామపురం,వింజమూరు,మండల నాయకులు పాల్గోన్నారు.ఈ ఎంఎల్‌సి సన్నాహక సమావేశానికి ముఖ్య అతిధిగా పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి హాజరైయ్యారు. ఉదయగిరి మండల కన్వీన ర్‌బయ్యన్న,కాకర్లప్రసాద్,జాషువా,శ్రీనివాసులురెడ్డి,సందాని,అంబటిమస్తాన్,బొజ్జానరసింహులు,శివా,పాల్గోన్నారు.

# బిజెపి అభ్యర్థి దయాకర్‌రెడ్డిని గెలిపించండి

**కలువాయి మార్చి 4 ప్రభాతవార్త** తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డిని గెలిపించాలని వెంకటగిరి నియోజవకర్గ ఇన్‌చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు కోరారు.ఈ సందర్భంగా మండలంలోని కొసమనేనిపల్లి తిరుమలపాడు,పర్లకొండ గ్రామాలలోని ఉపాధ్యాయులను ఓటు అర్హత కలిగిన విద్యావంతులను శనివారం కలిసి బిజెపి అభ్యర్థికి అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. అదే విధంగా ఈ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకోవాలని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి తిరుపతి జిల్లా కిసాన్ మోర్చ ట్రెజరర్ నరసింహప్రసాద్,మండల జనరల్ సెక్రటరీ చౌదరి, వైస్ ప్రెసిడెంట్ శివాజీ, పాల్గోన్నారు.

# వైసిపి ప్రచారం

**ఉలవపాడు,మార్చి4,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉలవపాడులో వైసిపి నేతలుఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి ఆదేశాలతో వైసిపి అభ్యర్థి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ హైస్కూల్ సంఘం రిజర్వు కాలనీలో ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మానికల నాగలక్ష్మీతో పాటు ఎంపిటిసి ఫైజునిస్సా,మండల కోఆర్డినేటర్ వెలిచర్ల ధనకోటి,కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కె.ఖాదర్‌భాషా,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ,ప్రవేటు విద్యాసంస్థల్లో టిడిపి నేతలు ప్రచారం

కందుకూరు,మార్చి4,ప్రభాతవార్త కందుకూరులో ప్రభుత్వ,ప్రవేటు విద్యాసంస్థల్లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు.శనివారంఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలు పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులతో సమావేశమైయ్యారు.ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీకాంత్‌కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్న తీరును వివరించారు.సిపిఎస్ రద్దుపై జగన్ మాటతప్పారని చెప్పారు.1వ తేదీన జీతాలు ఇవ్వలేకపోవడం ఎవరి చేతకాని తనమని ప్రశ్నించారు.పైగా ఉద్యోగులపై కేసులు పెట్టారని చెప్పారు.వైసిపి ప్రభుత్వానికి ఉద్యోగులుబుద్ధి తేవాలని అందుకు తెలుగుదేశం అభ్యర్ధిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఆ పార్టీ పరిశీలకులు చిట్టిబోయిన చిట్టిబాబు హాజరైయ్యారు

# పూర్వీకుల భూములను కబ్జాదారుల నుండి రక్షణ కల్పించండి



**నెల్లూరు టౌన్,మార్చి4,ప్రభాతవార్త** విలువైన తమ పూర్వీకుల భూములను కబ్జాదారుల నుండి రక్షణ కల్పించాలని కోరుతూ ముస్లిం ప్రజా సంఘాలసమైఖ్య నాయకులు విలేకర్ల సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గతంలో అంబాపురంలోని సర్వే నెంబర్100నుండి 130 వరకు నవాజ్‌ఖాన్‌పేట ఉందని ఈ భూములు గతంలో ముస్లింలకు చెందినవని చెప్పారు.కొందరు నకిలీ పత్రాలు సృష్టించి భూకబ్జాలకు పాల్పడుతున్నారని సమైఖ్య నాయకులు ఆరోపించారు.ఈ భూములవిలువలు అమాంత పెరిగిపోవడంతో కొందరు సర్వేనెంబర్లు మార్చి వాటి పత్రాలను సృష్టించి కబ్జాకు పాల్పడుతున్నట్లు విమర్శించారు.గతంలో మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల నూతన భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత ్వం అంబాపురంలో 11ఎ కరాలు కేటాయించిందని కొన్ని అనివార్య కారణాలవల్ల నిర్మాణం జరగలేదన్నారు.ఇప్పుడు ఆ భూమిపై కొం దరు కన్ను పడి ప్లాట్లు గా విభజించి అమాయకులకు విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోదించాలని కోరారు. ఈ సమావేశంలో ముస్లిం ఫెడరేషన్ ఏపి అధ్యక్షులు మహ్మద్ జియా ఉల్‌హక్,అజీజ్ అహ్మద్,మౌలానా అబ్దుల్ అజీజ్,ఉమర్,పలువురు ముస్లిం సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠశాలను తనీఖీ చేసిన ఎంఇఒ



**కలువాయి మార్చి 4 ప్రభాతవార్త** కలువాయిలోని ఈస్ట్ ఎంపిపిఎస్ అదే విధంగా ఎస్‌సి పాఠశాలను శనివారం మండల విద్యాధికారి ఎం బాలకృష్ణారెడ్డి తనీఖీ నిర్వహించారు. పాఠాశాలలో జరుగుతున్న మనబడి నాడునేడు ,తరల్ కార్యక్రమాలను విద్యార్థుల వర్క్‌బుక్‌లను పరిశీలించారు.అనంతరం ఎస్‌సి పాఠశాల నందు విద్యార్థుల విద్యాసామర్ధ్యాలనువివిధ రకాల రిజిష్టర్లు పరిశీలించారు.ప్రతి పాఠశాలలోను పాఠశాల ఆవరణం పరిశుభ్రంగా ఉంచుకొని విద్యార్థులకు చక్కని విద్య అందించి వారిని ఉన్నతస్థాయికి వచ్చే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆయన తెలియజేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు టి మధుసూదన్,వై తిరుపతమ్మ, ఉపాధ్యాయులు,సిఆర్‌పి మహేష్,పాల్గోన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

**అనంతసాగరం,మార్చి4ప్రభాతవార్త:** పిడిఎఫ్ తరపున పోటీచేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థులు అయిన పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లురెడ్డి ని, ఉపాధ్యాయ అభ్యర్థి బాబు రెడ్డిని మొదటి ప్రాధాన్యతా ఓటును వేసి గెలిపించాలని శనివారం అనంతసాగరం మండలంలోని ఉప్పలపాడు, కమ్మవారిపల్లి, పికెపాడు, సోమశిల గ్రామాల్లో ఉన్న పట్టభద్రులను, ఉపాధ్యాయులను కలిసి పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్నవారికి ఓటు వేయాలని కోరారు. ఈసందర్భంగా నాయకులు మాట ఆలడుతూ శాసనమండలిలో నిరుద్యోగ, చిరుద్యోగ సమస్యల పరిష్కారంకోసం, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ , వెట్టిచాకిరీ విధానం రద్దుకోసం , రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరణ చేయాలని పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీలు కేవలం పిడిఎఫ్ తరపున గెలిచిన ఎమ్మెల్సీలు మాత్రమేనన్నారు. కావున మొదటి ప్రాధాన్యతా ఓటును వేసి గెలిపించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగల పుల్లయ్య, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల పించనుదారుల సంఘం నాయకులు మునిప్రసాద్, శ్రీరాములు, సుధాకర్‌రావ్, వేము పెంచలయ్య, ఖాజా మొహిద్దీన్, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లురెడ్డి, యుటిఎఫ్ నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ కమిటీ కన్వీనర్ ఎస్.డి.వలి అహ్మద్, సిఐటియు అనంతసాగరం మండల నాయకులు అన్వర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**అనంతసాగరం, మార్చి4ప్రభాతవార్త:** అనంతసాగరం మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వైఎస్ఆర్‌సిపి మండల నాయకులు మార్చి 13న జరిగే పట్టభద్రుల , ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తూర్పు రాయలసీమ పట్టభద్రుల వైఎస్ఆర్‌సిపి శాసనమండలి అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి , ఉపాధ్యాయుల శాసనమండలి వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ, మండల సచివాలయ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డిలు పట్టభద్రులను, ఉపాధ్యాయులను కోరారు. మండలంలోని సోమశిల ఉన్నతపాఠశాల , గురుకుల పాఠశాల, ప్రాజెక్టు కార్యాలయం, సచివాలయం, పడమటికంభంపాడు గ్రామాల్లోని సచివాలయంలో , మంచాలపల్లి గ్రామంలో , అనంతసాగరంలో తహసిల్దార్ కార్యాలయం, ఎంపిడిఒ కార్యాలయంలో , పోలీస్ స్టేషన్‌లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టభద్రులకు , ఉపాధ్యాయులకు కరపత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో సోమశజల సర్పంచ్ పెంచలయ్య, ఉపసర్పంచ్ ఎస్.కె.మహబూబ్‌బాషా, సచివాలయ గ్రామ కన్వీనర్లు బట్రెడ్డి పోలిరెడ్డి, ముక్కు మస్తాన్‌గౌడ్, వైకాపా నాయకులు గుండుబోయిన ఈశ్వరయ్య, గుండుబోయిన వెంకటరమణ, సిద్ధంరెడ్డి పెంచలరెడ్డి, తిరుమలరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, పి.ఈశ్వరయ్య, మధుసూధన్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, గృహసారధులు పాల్గొన్నారు.

# కోరమండల్ బాలిక విద్యాపధకం

**పొదలకూరు మార్చి 4 ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతిభ కల్గిన బాలికలకు కోరమండల్ బాలిక విద్యాపధకం ద్వారా పొదలకూరులోఆదివారం ఏర్పాటు చేసే సమావేశంలో ఉపకార వేతనాలను కోరమండల్ ఇంటర్‌నేషనల్ లిమిటెడ్ సంస్థ అందించనున్నది.ఈకార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కోరమండల్ సంస్థ ప్రతినిధులు జి.వి సుబ్బారెడ్డి,పి బాస్కర్‌రెడ్డి,నెల్లూరు జోనల్ మేనేజర్ ఎల్ జె ఎస్ మాదవన్‌లు ముఖ్య అతిధులుగా పాల్గోంటారని నిర్వాహకులు ఒ ప్రకటనలో పేర్కొన్నారు.పొదలకూరు పట్టణంలోని ద్వారకామయి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు ఈకార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు.ఈకార్యక్రమాన్ని విజయంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత

**బుచ్చి మార్చి 4 ప్రభాతవార్త** పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత అని ఎంఇఒ దిలీప్‌కుమార్ అన్నారు.బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని రామచంద్రాపురంలోని ప్రాధమికోన్నత పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమాంపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆయన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పిల్లలు పరిశుభ్రంగా ఉండడం వల్ల ఎలాంటి వ్యాధులు రావన్నారు. బోజనానికి ముందు,తరువాత మలవిసర్జన అనంతరం పిల్లలకు చేతులు పరిశుభ్రంగా హ్యాండ్ వాష్,లేదా,సబ్బుతో శుభ్రం చేసుకోవాలని సూచించారు. చేతుల పరిశుభ్రతపై డెమో నిర్వహించి వీడియో క్లిపింగ్స్ పిల్లలకు చూపించి అవగాహన కల్పించారు.ఈకార్యక్రమం 20 పాఠశాలలో అమలౌతుందని అన్నారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చింతంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా రిసోర్స్‌గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్‌కుమార్, ఉపాధ్యాయులు, కె బ్రహ్మారెడ్డి, వేణు,మున్వార్అహ్మద్, విజయనిర్మల, విజయకుమారి, రసూల్‌బేగం, సిఆర్‌పి మల్లేశ్వరెడ్డి, మహేష్, శ్రీనయ్య విద్యార్థులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలే వైసీపీకి గుణపాఠం కావాలి

**నెల్లూరు మార్చి 4,ప్రభాతవార్త-వైద్యం** జరగనున్న తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే వైసీపీకి తగిన గుణపాఠం కావాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి ఆలపాటి.రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 34వ డివిజను జేవీఆర్‌లో సాబీర్‌ఖాన్ ఆధ్వర్యంలో ఇంటింటి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలపరచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల.శ్రీకాంత్‌ని మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ సీఎం అయ్యాక దాచుకోవడం, దోచుకోవడం తప్ప చేసింది ఏమీ లేదని విమర్శించారు. నకిలీ మద్యం కేసులో ముద్దాయిగా ఉన్న వైసీపీ అభ్యర్థి పేర్నాటిని గెలిపిస్తే రాష్ట్రాన్ని అమ్మేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డపనేని.రాజానాయుడు, మన్నెం. పెంచలనాయుడు, స్థానిక నాయకులు ఇమ్రాన్‌ఖాన్, మురళీ, దేవరకొండ.ప్రసాద్, ఇంతియాజ్, సుభహాన్, మహిదర్‌బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లైన్‌మెన్ల దినోత్సవం

**బుచ్చి మార్చి 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో లైన్‌మెన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా కావలి ఇఇ విజయ్‌కుమార్‌రెడ్డి,ఏడి శ్రీనివాసులు వ్యవహారించారు. ముందుగా కేకున్‌కట్ చేసి లైన్‌మెన్‌లకుశుభాకాంక్షలు తెలిపారు.

**పత్రికా ప్రకటన**
తేదీ 15-11-2022 న కావలి రైల్వే రోడ్డులోని ఇంటికి మారుతుండగా ఈ క్రింది విక్రయ పత్రములు పోయినవి. దొరికినవారు ఈ క్రింది వారికి తెలియజేయ గలరు.
1. Regd Sale Deed Dt.19.06.2015 Doc. No.439/2015 S.R.O. Kavali
2. Regd. Rectification Deed Dt. 12.02.2020 Doc.No.163/2020 S.R.O. Kavali
POKURI SUSHMA, Cell : 7095040820



ఈ సందర్భంగా విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతు లైన్‌మెన్లు కరోనా సమయంలో కూడా చాలా కష్టపడి పనిచేశారని వారు కొనియాడారు. లైన్‌మెన్ల వృత్తి చాలా ప్రమాదకరమని అన్నారు.వారు ప్రాణాలను సైతం తెగించి పనిచేస్తుంటారని అన్నారు. విద్యుత్ శాఖలో ఎటువంటి సమస్య వచ్చిన ముందుగా వెళ్లి లైన్‌మెన్లు సమస్యను పరిష్కరిస్తారని అన్నారు.ఈ సందర్భంగా లైన్‌మెన్లు పనిచేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. మొట్టమొదట జెఎల్ఎంగా,తరువాత ఎఎల్ఎంగా,తరువాత లైన్‌మెన్‌గా ప్రమోట్ అవుతారని అన్నారు.ఈకార్యక్రమంలో లైన్‌మెన్లు పలురకాలు పరికరాలు అందజేశారు.ఈకార్యక్రమంలో సంగం,బుచ్చి,దగదర్తి మండలాల ఏ.ఇఉ,లైనమెన్లు, తదితరులు పాల్గోన్నారు.

# మర్రిపాడు మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**మర్రిపాడు, మార్చి4ప్రభాతవార్త:** టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు మురళీకన్నబాబు ఆదేశాల మేరకు మర్రిపాడు మండల టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఆరికట్ల జనర్ధాన్‌నాయుడు ఆధ్వర్యంలో మర్రిపాడు మండలంలో శనివారం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని పొంగూరు, కేతిగుంట గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్‌లను కలిసి మొదటి ప్రాధాన్యతా ఓటును కంచర్ల శ్రీకాంత్‌కు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పొంగూరు సొసైటీ మాజీ ప్రెసిడెంట్ ఏలూరు రమణయ్య, ఉపసర్పంచ్ ఏలూరు శివ, మద్దినేని చెంచునాయుడు, మద్దపల్లి మాధవనాయుడు, మండల బిసి నాయకులు, యలగాల వెంకటేశ్వర్లు యాదవ్,కర్రావుల శ్రీనివాసులుయాదవ్, మాదుపూరు చంద్రబాబు, శాఖాపురం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**కావలి, మార్చి 4 ప్రభాతవార్త** కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో విశ్వబ్రాహ్మణులు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఆహ్వానించారు. శనివారం పట్టణంలోని విశ్వబ్రాహ్మణులు ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, ప్రముఖ రియల్టర్, వైసిపి నేత జనిగర్ల మహేంద్రయాదవ్, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జంపాని రాఘవులు, పరుసు మాల్యాద్రిలు పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ నేతలు మహంకాళి శివకుమార్, పి.నాగాచారి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును కలిసిన కందుకూరు లీగల్‌సెల్ అధ్యక్షుడు




**కందుకూరు,మార్చి4,ప్రభాతవార్త** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన టిడిపి లీగల్‌సెల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గ లీగల్‌సెల్ అధ్యక్షుడు,స్థానిక బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు వలేటి శ్రీధర్‌నాయుడు చంద్రబాబుతో ప్రత్యేకంగా మాట్లాడారు.న్యాయవాదులు అధికారపార్టీ దుర్వినియోగంపై పోరాడుతున్నారని చంద్రబాబు మెచ్చుకున్నారు.పార్టీ అధికారంలోకి వస్తే ఇప్పుడు కష్టపడుతున్న న్యాయవాదులందరికీ తగిన ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు.విద్యావంతులు రాజకీయాల్లో రవాలనేదితెలుగుదేశం సిద్ధాంతమని వివరించినట్లు శ్రీధర్‌నాయుడు వెల్లడించారు.ఈ కష్టకాలంలో టిడిపి వెంట నడిచిన న్యాయవాదులందరినీ చంద్రబాబు అభినందించారు.

# పేర్నేటి శ్యాం ప్రసాద్‌రెడ్డిని గెలిపించండి

**సైదాపురం మార్చి 4 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ తూర్పు రాలయసీమ పట్టుభద్రుల ఎంఎల్‌సి అభ్యరి ్ధగా పోటీ చేస్తున్న పేర్నేటి శ్యాంప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల వైసిపి నాయకులు కోరారు. మండల పరిధిలోని చీకవోలు,కొమ్మిపాడు,పోతేగుంట,మర్లపూడి,గుళిమ్ చర్ల ,సైదాపురం సచివాలయాలు,ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లిరాంకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల జెసిఎస్ కన్వీనర్ మన్నారపు రవికుమార్ ఆద్వర ్యంలో ఎన్నికల ప్రచారం చేయడం జరిగిందని తెలిపారు. మార్చి 13న జరిగే ఎంఎల్‌సి ఎన్నికలలో శ్యాంప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.నాయకులు నలమారు రాంగోల్‌రెడ్డి,గుంటమడుగు శ్రీనివాసరాజు,సింహ వివేకరెడ్డి,కమలపూడి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి వల్ల ప్రాణహాని ఉంది



**నెల్లూరు క్రైమ్,మార్చి4,ప్రభాతవార్త** ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి వల్ల తనకు ప్రాణహాని పొంచి ఉందని మాతంగి కృష్ణ,అల్లాభక్షు,రాజానాయుడు,పెంచల్‌నాయుడు,జలదంకి సుధాకర్,సబీర్‌ఖాన్,వడ్లమూడి రమేష్‌చౌదరిలు శనివారం జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు.గతంలో ఎమ్మెల్యే అనుచరులు తమపై తప్పుడు కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు.5నెలల క్రితం టిడిపి నేతలపై జరిగిన హత్యాయత్నం కేసులో టిడిపి నేతలపై దొంగకేసులు పెట్టారని వారు ఎస్పీని కలిసిన అనంతరం విలేకర్ల సమావేశంలో తెలియజేశారు.ఈ సందర్భంగా సాబీర్‌ఖాన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి తమపై మోపిన దొంగకేసులపై ఎస్పీని కలిసి వచ్చినట్లు విలేకర్లకు చెప్పారు.రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి కనుసన్నల్లో జరిగిన దారుణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఎస్పీని కోరినట్లు వారు తెలియజేశారు.మాతంగి కృష్ణ మాట్లాడుతూతనపై శ్రీధర్‌రెడ్డి అనుచరులు దాడి చేశారని 11మందిని నిందితులుగా పేర్కొన్నారని అందులో ఆరుగురిని ఇప్పటికీఅరెస్టు చేయలేదన్నారు.తమను చంపబోయిన కోటంరెడ్డి సోదరులు తాము ఏ తప్పు చేయనట్టు ప్రజల్లో తిరుగుతున్నారని వారు పేర్కొన్నారు.ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు మద్దే మురళీ కృష్ణాయాదవ్ ఇప్పటికి హెచ్చరిస్తున్నారని మాతంగి కృష్ణ ఆరోపించారు.బాధితులందరికీ ఎమ్మెల్యే నుంచి ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని ఎస్పీని కోరినట్లు వారు చెప్పారు.

## కడనూతల ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ



**బిట్రగుంట, మార్చి 4 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలోని ప్రాథమిక పాఠశాలని శనివారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు, విద్యాబోధన, మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్న తీరుని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నాడు-నేడు 1,2 ఫేజ్‌లలో జరుగుతున్న అభివృద్ధి పనుల వల్ల ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలే మారిపోయాయని ప్రభుత్వ పాఠశాలలో సైతం కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యాబోధన జరుగుతుందని వివరించారు. ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టిన అమ్మఒడి, విద్యార్థులకు ఉచితంగా సమదుస్తులు, కిట్లు, పాఠ్యపుస్తకాలు సమకూర్చడం వల్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. గ్రామంలో ఇటీవల బ్రైన్ ఆపరేషన్ చేయించుకున్న వెంకట య్యని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయన వెంట స్థానిక వైసిపి నేతలు పాల్గొన్నారు.

## కోవూరులో ఎమ్మెల్యే ప్రసన్న విస్తృత ఎన్నికల ప్రచారం

**కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త** : తూర్పు రాయలసీమ పట్టభద్రులు , ఉపాధ్యాయ శాసనమండలి సభ్యత్వాలకు ఈ నెల 13వ తేది జరగనున్న ఎన్నికలకు సంబంధించి శనివారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి పట్టభద్రుల శాసనమండలి సభ్యత్వానికి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యామ్ సుందర్‌రెడ్డి, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యత్వానికి పోటీ చేస్తన్న పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలకు మద్దతులుగా కోవూరు తాలూకా కార్యాలయంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. అదేవిధంగా కోవూరులోని ప్రభుత్వ ఆస్పత్రి , డీఎల్‌డీఏ కార్యాలయం, పశు వైద్యశాల, పంచాయతీ కార్యాలయంతో పాటు స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, టీఎన్‌సీ, వైకేఆర్‌అండ్‌కే డిగ్రీ కళాశాల, న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల, వశిష్ట ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో ఇరువురు అభ్యర్థులకు మద్దతుగా సుడిగాలి ప్రచారం చేపట్టారు. ప్రత్యేకంగా ఆయన మోటార్ సైకిల్‌లో ప్రయాణించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, పడుగుపాడు సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, కోవూరు మండల సచివాలయాల కన్వీనర్ కె. ప్రసాద్, బీసీ నాయకులు కె. మల్లికార్జున, సర్పంచ్‌లు విజయలక్ష్మి, లక్ష్మీకుమారి, శివాలయం చైర్మన్ సురేష్, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు జుబేర్ బాషా, వైసీపీ నాయకులు అనూప్‌రెడ్డి, రమణారెడ్డి, భాస్కర్, శివకుమార్ రెడ్డి, ఆదిరెడ్డి, శ్రీధర్, వెంకటేశ్వర్లు, పెద్ద సంఖ్యలో నాయకులు ఉన్నారు.

## మొదటి ప్రాధాన్యత ఓటే కీలకం

**కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త :** తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యత్వానికి సంబంధించి ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక సేవ, పనిచేయాలనే తపన ఉన్న ఇరువురు అభ్యర్థులను ఎంపిక చేశారన్నారు. వీరిరువురు శాసనమండలికి వెళ్తే అటు పట్టభద్రుల, ఇటు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేసే అవకాశం ఉంటుందన్నారు. సమాజంలో ఇరువురికి మంచి పేరు ఉందని, ఆ పేరును మరింత శాశ్వతం చేసేందుకు ఇటు ఉపాధ్యాయులు, అటు పట్టభద్రులు పూర్తిగా సహకరించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, పడుగుపాడు సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, తదితరులు ఉన్నారు.

## మాలకొండ ఆదాయం రూ.8.8లక్షలు



**వలేటివారిపాలెం మార్చి 4, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు.తద్వారా స్వామివారికి రూ.8,82,328ల మేర దాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీశంకర్, నరసింహాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.7,000 లు,కుంకుమార్చన పూజల ద్వారా రూ.19,520లు, వివాహాల నిర్వహణ వలన రూ.4,000లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.33,575లు, వాహనపూజల వలన రూ.1,860లు, ప్రత్యేకదర్శనం రూ.1,55, 300 లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.1,180లు,రూముల అద్దెలు రూ.30,670లు,కవర్లు అమ్మకం వలన రూ.5,400లు,అన్నదానం నిమిత్తం రూ.3,65,293లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,94,380లు విరాళాలు రూ.64,150లు స్వామి వారికి భక్తులు సమర్పించినట్లు ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు తెలిపారు.

**మాలకొండ భక్తులకు మజ్జిగ:** వేసవి దృష్ట్యా మాలకొండస్వామి భక్తుల దాహార్తి తీర్చేందుకు చల్లని,చిక్కని మజ్జిగను అందచేస్తున్నారు. ప్రధాన దర్శన క్యూలోని భక్తులకు అక్కడక్కడ సిబ్బంది మజ్జిగను అందించడాన్ని పలువురు హర్షిస్తున్నారు. ఇందుకు అధికారులు ప్రశంసనీయులని పలువురు వివరిస్తున్నారు.

## కొండబిట్రగుంట తిరునాళ్లకు ఆర్టీసి ప్రత్యేక బస్సు సర్వీసులు



**కావలి, మార్చి 4 ప్రభాతవార్త** కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు కావలి ఆర్టీసి ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు కావలి ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆది,సోమ,మంగళవారాలలో 25 తిరునాళ్ళ స్పెషల్ బస్సులు నడుపుతున్నామన్నారు. కావలి, అల్లూరు, ముంగమూరు తోటలు, కొండబిట్రగుంటలలో ఆర్టీసి సహాయ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం ఈ కేంద్రాలలో వాలంటీర్లను కూడా వుంచుతున్నామన్నారు. భక్తులు ఆర్టీసి సేవలను వినియోగించుకొని సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించి వెంకటేశ్వరస్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయండి



**నెల్లూరు( హరనాధపురం),మార్చి4,ప్రభాతవార్త** నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో పెండింగ్ ఉన్న పనుల న్నింటిని తర్వగా పూర్తి చేస్తామని మాజీ మంత్రి,నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు.3వ డివిజన్ పరిధిలోని మధురానగర్,రాజీవ్‌గాంధీ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.డ్రైన్లు,కల్వర్టులు,విద్యుత్ స్తంబాలు తదితర పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే స్థానిక కార్పొరేటర్లు ఇంటింటికి వెళ్లి సమస్యలు పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ సంక్రాంతి అశ్వని,స్థానిక వైసిపి నేతలు ఉన్నారు.

## ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్



**నెల్లూరు అర్బన్,మార్చి4,ప్రభాతవార్త** శాసనమండలి ఎన్నికల పోలింగ్ నిర్వహణకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై జిల్లాఅధికా రులు,ఎంపిడి వోలు, మున్సిపల్ కమీషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిం చారు.ఈ సందర్భంగా నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు,వేసవి వడగాలులు తదితర అంశాలపై తీసు కోవాల్సి న జాగ్రత్తలపై చర్చించారు.అనంతరం ఎమ్మె ల్సీ ఎన్నికలపై అధికారులందరూ దృష్టి పెట్టాలని చెప్పారు.ఈ నెల 13న ఎన్నికలు జరుగుతున్న దృ ష్ట్యాపోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ఎన్నికలకు సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఎన్నికలసంఘంమార్గదర్శకాల ప్రకారం పోలింగ్‌కేంద్రాల్లో వెలుతురు,నీ డ,మ రుగుదొడ్లు, మంచినీరు తదితర వసతులను కల్పించాలని చెప్పా రు.జిల్లా వ్యాప్తంగా 169పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వాటిని అధికారులు ఆదివారం క్షుణంగా పరిశీలించి ఏ ర్పాట్లు,సదుపాయాలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు.ఈ నెల 6న సూక్ష్మపరిశీలకులకు శిక్షణాతరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఎన్నికల సంఘం జారీ చేసే సూచనలు అందరం పాటిం చాల్సి ఉంటుందని తెలియజేశారు.పోలింగ్ సామా గ్రిని తంలించేందుకు వాహనాలను సమకూ ర్చా లన్నారు.సిబ్బందికి కావాల్సినభోజనం,మంచినీరు తదితర సౌకర్యాలను అధికారులు ముందస్తుగా పరి శీలించి సిద్ధం చేయాలని కోరారు.బ్యాలెట్‌పెట్టెలను సిద్ధం చేసుకోవాలని చెప్పారు.ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా మంచినీరు,ఓ ఆర్ ఎస్,మజ్జిగప్యాకెట్లు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ నెల 22వతేది ఉగాది నాటికిప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యం ప్ర కారం ఇళ్లనిర్మాణాలపై ఎంపిడివోలు,కమీషనర్ దృష్టి పెట్టాలని కలెక్టర్ చెప్పారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్,డిఆర్‌వో వెంకటనారా యణమ్మ,ఎన్నికల అధికారులు,ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు హాజరైయ్యారు.

## గృహసారధులు,కన్వీనర్లకు సత్కారం

**కావలి, మార్చి 4 ప్రభాతవార్త** కావలి పట్టణ అమరా ఎసి కళ్యాణమండపంలో 33,37 వార్డులకు సంబంధించి శనివారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన కన్వీనర్లు, గృహ సారధులకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. నూతనంగా ఎన్నికైన కన్వీనర్లు, గృహసారధులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సచివాలయం కన్వీనర్లు పొనుగోటి అనూరాధ, కనపర్తి రాజశేఖర్, వైసిపి నేతలు షేక్ షాహుల్ హమీద్,కుందుర్తి కామయ్య, వడ్లమూడి వెంకటేశ్వర్లు, బండారు మహేష్‌నాయుడు, దామిశెట్టి సుధీర్‌నాయుడు, పెసల వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్‌రెడ్డి, వార్డు వైసిపి నాయకులు రాఘవేంద్ర, చిల్లర నరసింహారావు, చెంగలరావు, వేలుగూరి వెంకట ఈశ్వర్, నవీన్‌కుమార్, ఆనాల బ్రహ్మేశ్వరరావు, కాసా విజయ్, దంతంశెట్టి సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

**కొండాపురం, మార్చి 4 ప్రభాతవార్త** మండలంలోని 19 పంచాయతీలలో ఇంటి పన్నులను వేగవంతంగా నూరు శాతం వసూలు చేయాలని కందుకూరు డిఎల్‌పివో కృష్ణమోహన్ తెలిపారు. కొండాపురం ఎంపిడివో కార్యాలయంలో శనివారం మండలంలోని పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతి సెక్రటరీ వారి పరిధిలో వుండే చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల ద్వారా వచ్చే ఎరువులను రైతులకు అందజేసి తద్వారా వచ్చిన నగదును పంచాయతీ అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు.

## 38వ వార్డులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని చేపట్టిన మాలేపాటి

**కావలి, మార్చి 4 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని 38వ వార్డు వైకుంఠపురంలో శనివారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు టిడిపి నేతలతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్, కావలి ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు వర్ల కుమార్‌రాజా పాల్గొన్నారు. టిడిపి నేతలతో వారు ఎమ్మెల్సీ అభ్యర్దులను గెలిపించాలని ఓటర్లను కోరారు. తూర్పురాయలసీమ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్ది కంచర్ల శ్రీకాంత్, ప్రకాశం, నెల్లూరు,చిత్తూరు జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఉపాధ్యాయ ఉద్యమ సంఘాల ఉమ్మడి శాసనమండలి అభ్యర్ది ఎల్.సి.రమణారెడ్డిలకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కావలి నియోజకవర్గంలో మంచి మెజార్టీ ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి నేతలు బెజవాడ రవీంద్ర, మంచాల ప్రసాద్, దార్ల శివకుమార్, గొర్రెపాటి బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, మోహన్,నారాయణ, పులివర్తి రవీంద్ర, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## నేడు వడ్డెర సంఘం ఆత్మీయ సమావేశం

నెల్లూరు టౌన్,మార్చి4,ప్రభాతవార్తజిల్లాకేంద్రమైన నెల్లూరులో నవనిర్మాణసేన జిల్లా కార్యాలయంలో వడ్డెరసంఘం ఆత్మీయ సమావేశం జరుగుతున్నట్లు నిర్వహకులు తెలిపారు.ఆదివారం 11గంటలకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి రాము,జిల్లా అధ్యక్షులు ఆర్కాట్ కుమార్ పాల్గొంటార ని వివరించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వహకులు విజ్ఞప్తి చేశారు.

## డాక్టర్ కిషోర్స్ రత్నంలో అలరించిన వైజ్ఞానిక ప్రదర్శన




**నెల్లూరు,మార్చి4 ప్రభాతవార్త-విద్య** శనివారం నగరంలోని స్థానిక సరస్వతి నగర్ డాక్టర్ కిషోర్స్ రత్నం ఉన్నత పాఠశాలలో నిర్వహిం చిన వైజ్ఞానిక ప్రదర్శన అందరిని విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసరావు ముఖ్యఅతి ధిగా పాల్గొని ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇటు వంటి ప్రదర్శలను ఉపకరిస్తాయన్నారు. చిన్నారలుకు విద్యార్థి దశ నుండే సైన్స్‌పై మక్కువ పెంచుకునేలా ప్రోత్సహించాలని కోరారు. ఇటు వంటి వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రోత్సహిస్తున్న డాక్టర్ కిషోర్స్ రత్నం విద్యాసంస్థలను ఆయన అభినందించారు. అనంతరం ప్రదర్శనను నాలుగు వర్గాలుగా విభజించి ప్రదర్శించారు.పోస్టర్ ప్రదర్శన, ఇన్నోవేషన్, నమూనాలు, పరిశోధనాత్మక ప్రాజెక్టులకు గా ప్రదర్శించారు. రాకెట్, రోబో వరల్డ్, సైకిల్ రోబో వంటివి ప్రధాన ఆకర్షనగా నిలిచాయి.సుమారు 160 నమూనాలను ఈ ప్రదర్శనలో ప్రదర్శించారు.విద్యాసంస్థల జిఎం రామూ ర్తి నాయుడు, సిబ్బంది అజయ్ సింగ్, ఏఓ సునీల్, మణిమాల, ప్రపూర్ణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆర్చరీ పోటీల్లో జిల్లా క్రీడాకారుని ప్రతిభ



**నెల్లూరు,మార్చి4 ప్రభాతవార్త-విద్య** ఫిబ్రవరి28నుండి మార్చి3 తేదీ వరకు విజయవాడలోని శాతవాహన కళాశాల మైదానంలో నిర్వహించిన 42వ సీని యర్ రికర్వ్‌రౌండ్ జాతీయ ఆర్చరీ చాంపియన్ షిప్‌లో ఆంధ్రాజట్టులో ప్రాతి నధ్యం వహించిన ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన కె.తరునీష్ జాత్య 1440 పాయింట్ల గానూ 12138 పా యింట్లు సాధించి బ్రాంజి మెడ ల్‌ను కైవశం చేసుకునా ్నడు. అలాగే జాతీయ స్థాయి లో జరిగే ఎన్‌టిపిస్ చాం ఫియన్ షిప్‌కు కూడా ఎంపికైయ్యాడు. ఈ సంద ర్భంగా విజేతలను జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్ష్య, కార్యదర్శులు పల్లంరెడ్డి శ్రీహర్ష, పావురాల వేణులు అభినందించారు. అలాగే విద్యార్థిని జాతీయపోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించిన పాఠశాల కరస్పాండెంట్ భానుమూర్తి,కోచ్ శివశంకర్‌లను కూడా వారు అభినందించారు.

## మూగజీవాలకు దిక్కెవరు

**అనంతసాగరం, మార్చి4ప్రభాతవార్త:** మూగజీవాలు అనారోగ్య సమస్యలతో ప్రభుత్వ పశువుల ఆసుపత్రికి వస్తుంటే అందుబాటులో వైద్యులు లేక ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి మండల అధ్యక్షుడు మాకిరెడ్డి జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రమైన అనంతసాగరంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూగజీవాల వైద్యం కోసం మండల కేంద్రంలో పశువైద్యశాలను పెట్టుకొని ప్రవేటు వైద్యుల్ని సంప్రదించాల్సి న పరిస్థితి మండలంలో నెలకొందన్నారు. జీవాల వైద్యం విషయం పై పశువైద్య సిబ్బందిని సంప్రదిస్తే పట్టీ పట్టనట్లు ఉన్నారని , చివరికి వెటర్నరీ జాయింట్ డైరెక్టర్‌కి ఫోన్ చేయడంతో స్పందించారని అనంతరం పశువైద్య సిబ్బంది వచ్చి వైద్య పరిక్షలు నిర్వహజించారని ఆయన తెలిపారు. సంబంధిత ఉన్నతాధికారులు మూజగీవాలను దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు .

## విశ్వసాయి డాక్టర్ ఎస్ఆర్‌కెలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




**నెల్లూరు,మార్చి4 ప్రభాతవార్త-విద్య** విశ్వసాయి డాక్టర్ ఎస్ఆర్‌కె పాఠశాల వార్షికోత్సవ వేడుకలను శనివారం నగరంలోని స్థానిక పురమందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ప్రము ఖ న్యూరాలజిస్టు బింధుమీనన్, డిఎస్పీ వీరాంజనేయులురెడ్డిలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతు విద్యార్థులు చిన్న తనంనుండే క్రమశిక్షణతో రాణిస్తే ఉన్నత శికరాలకు చేరుకుంటారన్నారు. క్రమశిక్షణ, ఉత్తమ నడవడికలను అందరూ లవాడు చేసుకోవాలన్నారు. క్రీడల్లో పాల్గొనటం వలన అనేక శారీరక రుగ్మతులు దరిచేరవన్నారు. వ్యక్తిగత శుభ్రంతో పాటూ పరా ్యవరనాన్ని కాపాడుకోవాలని కోరారు. మత్తు పదార్దాలకు బానిసలు కాకుండా వారి జీవితాలను ఉత్త మంగా తీర్థిదిద్దుకోవాలని కోరారు. విశ్వసాయి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సత్యనారాయణ మాట్లా డుతు తమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఉత్తమ చదువుతోపాటూ అన్నీ విభాగాల్లో శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించనున్నామని తెలిపారు. తమను ఆదరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృత జ్ఞతలు తెలిపారు.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కృష్ణమోమన్, ప్రిన్సిపాల్ ఎస్,రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్దులకు అల్పాహారం



**సీతారామపురం మార్చి 4 ప్రభాతవార్త** సీతారామపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదోతరగతి విద్యార్దులకు ప్రతి రోజు సాయంకాలం స్టడి అవర్స్‌కు ఉన్నందువల్ల అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది.శనివారం పిసి అల్లూరురాజు,రాంశెట్టి తిరపతయ్య,పాలగిరి శివకుమార్, అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. వారికి ప్రధానోపాధ్యాయులు సుధాకర్ దన్యవాదాలు తెలిపారు.

## కొత్త తహసిల్దారుగా శ్యాంసుందర్‌రాజు



**సీతారామపురం మార్చి 4 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని తహసిల్దారు కార్యాలయానికి కొత్తగా విధులకు హాజరైన తహసిల్దారు శ్యామ్ సుందర్‌రాజును వైసిపి రాష్ట్ర బిసిసెల్ అధ్యక్షులు పి.సి అల్లూరు రాజు ఆయనకు స్వాగతం చెప్పి సత్కరించారు.అనంతరం అల్లూరు రాజు మాట్లాడుతు ప్రజలకు రైతులకు వున్న ఇబ్బందులు పరిష్కరించాలని కోరారు. మాచిరాజు వెంకటేశ్వర్లు,మాచిరాజు బాలు,పాల్గొన్నారు.

## 0.5సం పిల్లలు,గర్భవతులు వ్యాక్సిన్ వేయించుకోవాలి



**సైదాపురం,ఫిబ్రవరి4,ప్రభాతవార్త** అన్ని రకాల ప్రాణాంతకమైన వ్యాధులకు సంబంధించి 0.5సంవత్సరాల పిల్లలు,గర్భవతులు తప్పని సరిగావ్యాక్సిన్ వేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.పెంచలయ్య తెలిపారు.సైదాపురం ప్రాథమికఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిఎస్సీ కాలనీలో నిర్వహిస్తున్న వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బుధ,శనివారం రోజుల్లో అన్ని రకాలైన వ్యాధులకు వ్యాక్సిన్ వేయటం జరుగుతుందన్నారు.ఈ వాక్సిన్ ద్వారా 12రకాల వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చునని చెప్పారు.ఆయన వెంట వైద్యులు జనార్ధన్,శ్రావణి, సుపర్నెంట్ వాసురావు,సిబ్బంది ఉన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్ధిని గెలిపించండి

**సైదాపురం,మార్చి4,ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు,చిత్తూరు జిల్లాలకు సంబంధించి తూర్పు రాయలసీమ ఎమ్మె ల్సీఅభ్యర్థిగా పోటీ చేస్తున్న కంచర్ల శ్రీకాంత్‌ను అత్యధిక మెజారిటీతో గెలి పించాలని మండట టిడిపి అధ్యక్షుడు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి కోరారు.మం డలంలోని కొమ్మిపాడు,మర్లపూడి ,కెజిఆర్ పాలెం,లింగన్నపాలెం ,చీక వోలుగ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో నాయకులు కొండూరి సుబ్రహ్మణ్యం రాజు,వెంకటేశ్వర్‌రెడ్డి ,దయాకర్‌రెడ్డి ,రమేష్‌బాబు,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉష్ణోగ్రత మార్పు వల్ల వరికి అగ్గి తెగులు

**అనంతసాగరం, మార్చి4ప్రభాతవార్త:** ఉష్ణోగ్రతల్లో వచ్చిన మార్పు వలన వరికి అగ్గి తెగులు సోకుతుందని అనంతసాగరం మండల వ్యవసాయాధికారి కె.శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని వరి అగ్గి తెగులు నివారణకు చర్యలు తీసుకున్నామన్నారు. మండలంలో వరి సాగు 7వేల ఎకరాల్లో ,ఆర్ఎన్ఆర్ 15048 తెలంగాణా మసూర పంట పండిస్తున్నారన్నారు. వరికి అగ్గితెగులు సాధారణ చలికాలంలో రాత్రిపూట ఉష్ణోగ్రత 16డిగ్రీల కంటే తక్కువగా ఉన్నప్పుడు గాలిలో తేమ 90 శాతం కంటే ఎక్కువగా ఉన్నప్పుడు ఎక్కువగా ఆశించే అవకాశం ఉందని, ఈమధ్య కాలంలో రాత్రులు ఉష్ణోగ్రత 17డిగ్రీల నుంచి 18డిగ్రీల వరకు కాలువ సాగు పారుదల ఎక్కువగా ఉండడంతో వరిలో అగ్గి తెగులు కనిపిస్తుందన్నారు. ఆకులు మీద అగ్గి తెగులు ఉన్నప్పుడు ట్రైసైక్లోజోల్ 120గ్రాములు , ఉధృతి ఎక్కువగా ఉంటే డైథాన్ ఎం 45 500గ్రాములు పిచికారి చేయాలని, అగ్గి తెగులు సోకగా ముందు ఐ నొప్రోదమోలిన్ 40శాతం, ఇసి 330ఎంఎల్ స్ప్రే చేసి నివారించుకోవచ్చన్నారు. పొటాషియం ఎరువును ఎంఒపి రూపంలో ఎకరాకు 85కేజీ కరకు దశలో వాడటం వలన రోగనిరోధకశక్తి ని పెంపొందుకోవడమే కాకుండా నాణ్యమైన పంటను పొందచ్చన్నారు.

## 18 శనివారాల హుండీ ఆదాయం రూ.1.04కోట్లు



**వలేటివారిపాలెం మార్చి 4, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారికి 18శనివారాలలో ఆలయ హుండీల ద్వారా రూ.1.04,84,568ల మేర ఆదాయ సమకూరింది.ఆలయ కమీషనర్ కె.బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుకృవారం సుమారు 30మంది ఆలయ సిబ్బంది ఈ హుండీలను లెక్కించారు. కందుకూరు గ్రూపు దేవాలయాల ఈవో బైరాగి చౌదరి పర్యవేక్షించారు.భక్తులు తమ తమ కానుకలను,మొక్కుబడులును, పిడికిటి రూకలును, నిలువుదోపిడిలను స్వామివారికి సమర్పించు నిమిత్తం ఆలయ పరిధిలో 37 హుండీలను అందుబాటులో ఉంచారు.భక్తులు స్వామివారికి తమ తమ మొక్కుబడులును ఈ హుండీల ద్వారా సమర్పించారు.నవంబరు 11, 2022 నుంచి 03 మార్చి, 2023 వరకు గల గల 18శనివారాలలోనే ఇవి నిండాయి.ఈ నగదుతోపాట ఇతర దేశాల కరెన్సీని సైతం హుండీలలో స్వామివారికి బహుకరించారు. 0.285 గ్రాముల బంగారం, 1940 గ్రాముల వెండి, 72అమెరికా డాలర్స్, 175యూరోస్,1000దినార్‌లు, సౌదీ అరేబియాకి చెందిన 10, ఓమన్‌కి చెందిన 8రియల్స్ భక్తులు స్వామి వారికి సమర్పించినట్లు కె.బి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి అభ్యర్ధి గెలుపుకోసం ఇంటింటి ప్రచారం

**కందుకూరు,మార్చి4,ప్రభాతవార్త** శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నేతలు జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలోపాల్గొంటున్నారు.ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో తూరు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీనుంచి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి పోటీ చేస్తున్నారు.ఈ పాటికే ఎమ్మెల్యే గ్రామస్థాయి నేతలతో సమావేశమైయ్యారు.ఎన్నికలకు సిద్ధం చేశారు.ఆయా మండలకేంద్రాల్లో పోలింగ్ జరగనున్న దృష్ట్యా ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ఆయామండలపార్టీ నేతలను పిలిపించి ప్రత్యేకంగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలు వారికి అప్పచెప్పారు.ఇక పట్టణంలోఇంటింటి ప్రచారం చేపట్టారు.శనివారం పలుచోట్ల ఆ పార్టీ నేతలు ఇంటింటి ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో గణేశం గంగిరెడ్డి,పబ్బిశెట్టి శివ,శ్రీకాంత్,చీదళ్ల వేణుగోపాల్‌రావు,ఖాదర్‌భాషా,దాసరి మాల్యాద్రి,రహీం,రఫీ తదితరులు పాల్గొన్నారు.